నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 12 సంచిక: 108 ఆదివారం, 15 సెప్టెంబర్ 2024 పేజీలు - 4 వెల : 3/-

C2 తెలంగాణ
వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక...
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'వాస్తవ తెలంగాణ' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ (పురుషులు లేదా స్త్రీ) కావలెను.
call:8499902850
www.vasthavatelangana.com
vasthavatelangana@gmail.com
అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత

## 20న క్యాబినెట్ భేటీ హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత



హైదరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ మంత్రివర్గం సమావేశం ఈ నెల 20న జరుగనుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రిమండలి భేటీ అవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చించనున్నారు. అదేవిధంగా హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీయల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం చర్చకు రానుంది. దీంతోపాటు రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది

## జైలు నుంచి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విడుదల.




వాస్తవ తెలంగాణ న్యూస్ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 156 రోజుల తర్వాత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. తీహార్ జైలు వెలుపల వచ్చిన సీఎంకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. తీహార్ జైలు వెలుపల పార్టీ పెద్ద నాయకులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం సతీమణి సునీతా కేజ్రీవాల్, ఆమె కుమార్తె కూడా ఉన్నారు. కేజ్రీవాల్‌కు స్వాగతం పలికేందుకు పంజాబ్ సీఎం మాన్ కూడా తరలివచ్చారు. తీహార్ నుంచి సీఎం కేజ్రీవాల్ రోడ్ షో చేస్తూ ఆయన ఇంటికి వెళ్లారు. 10 లక్షల బాండ్‌పై శుక్రవారం(సెప్టెంబర్ 13) ఉదయం కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈడీ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ లభించింది. ఎక్సైజ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21న ఈడీ, జూన్ 26న సీబీఐ అరెస్ట్ చేసింది.జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. జీవితంలో చాలా కష్టపడ్డాను, చాలా కష్టాలను ఎదుర్కొన్నాను, కానీ దేవుడు నన్ను అడుగడుగునా ఆదుకున్నాడు. అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చారు. ప్రజల ప్రార్థనల వల్లే జైలు నుంచి బయటకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు. నా ధైర్యం 100 రెట్లు పెరిగింది. దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశ వ్యతిరేక శక్తులు పని చేస్తున్నాయి.. వారిపై పోరాడుతూనే ఉంటానన్నారు.

## ఎంబీఏ, ఎంసీఏకు భారీ డిమాండ్



హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ప్రొఫెషనల్ కోర్సుల్లో ఎంబీఏ.. ఎంసీఏ కోర్సులంటేనే ఎవర్‌గ్రీన్ కోర్సులు. ఈ కోర్సుల్లో చేరేందుకే అత్యధికులు ఆసక్తిచూపిస్తారు. కొంతకాలంగా ఈ రెండు కోర్సుల్లో చేరే వారి సంఖ్య పెరుగుతుండగా, ఈ ఏడాది సైతం అదే పునరావృతమైంది. ఎంసీఏలో 86శాతం, ఎంబీఏలో 87.5శాతం సీట్లు భర్తీ అయ్యాయి. మొదటి విడతలోనే 80శాతానికిపైగా సీట్లు భర్తీకావడం విశేషం. ఐసెట్ మొదటి విడత కౌన్సెలింగ్ సీట్లను శుక్రవారం కేటాయించారు. 34,748 సీట్లకు 30,300 సీట్లు తొలి విడతలోనే నిండాయి. 4,448 సీట్లు మిగలగా వీటిని రెండో విడతలో భర్తీచేస్తారు. 285కాలేజీలకు 91 కాలేజీల్లో వందశాతం సీట్లు నిండాయి. 17లోపు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని, 25 నుంచి 28వరకు సర్టిఫికెట్లను కాలేజీల్లో సమర్పించాలని సూచించారు.

## భయపడే రోజులు పోయాయ్



## నిరుద్యోగులకు గుడ్ న్యూస్..




రైల్వేలో స్టేషన్ మాస్టర్ కొలువులు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ మరో జాబ్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. దేశవ్యాప్తంగా 8,113 పోస్టుల భర్తీకి సంబంధించిన రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ఇచ్చింది. అందులో 3,144 గూడ్స్ ట్రైన్ మేనేజర్, 1,736 టికెట్ సూపర్ వైజర్, 1,507 టైపిస్ట్, 994 స్టేషన్ మాస్టర్, 732 సీనియర్ క్లర్క్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసేవారు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. 18 నుంచి 36 ఏళ్లలోపు వయసు వారు దరఖాస్తు చేసుకోవచ్చు. సెప్టెంబర్ 14 నుంచి అక్టోబర్ 13 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. అదేవిధంగా అక్టోబర్ 16 నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తుల సవరణకు బోర్డు అధికారులు అవకాశం కల్పించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసేవారు రూ.500 ఫీజు చెల్లించాలి. అయితే పరీక్షకు హాజరైన వారికి రూ.400 రీఫండ్ చేస్తారు. పరీక్షలకు హాజరై ఉద్యోగానికి అర్హత పొందిన వారికి నెలకు రూ.29,200 నుంచి రూ.35,400 వరకు వేతనం వస్తుంది. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు %==దీ% అధికారిక వెబ్‌సైట్ %ట్ర్జూం://ఌఌ.తీతీఝజూజూశ్రీఎ.ప్రశీజ.ఱఅ %/ను చూడవచ్చు. ఈ పోస్టులతోపాటు 3,445 అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకుగాను దరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 21న ప్రారంభం కానుండగా.. అక్టోబర్ 20 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. ఈ తేదీల ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి.

### జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని

వాస్తవ తెలంగాణ న్యూస్ : వారసత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, వారసత్వ రాజకీయాలు చేసే పార్టీలే దేశంలో అభివృద్ధిని దెబ్బతీశాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన శనివారం జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో పర్యటించారు. అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆ రోజులు ముగిశాయని అన్నారు. అదేవిధంగా బీజేపీ కార్యకర్తలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ప్రధాని ఏమన్నారంటే.. 'ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పరివారవాదులు వంచన చేయడం ప్రారంభించారు. మీరు విశ్వసించిన రాజకీయ పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వాళ్లు వాళ్ల వారసుల భవిష్యత్తుపైనే దృష్టిపెట్టారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి వేడుక చూశాయి.' అని విమర్శించారు. '2000 సంవత్సరం నుంచి ఇక్కడ పంచాయతీ ఎన్నికలు జరగలేదు. కొత్త నేతలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే కొత్త నాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. ఈ ప్రాంతంలో అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని మీకు తెలుసు. లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఆ రోజులు ముగిశాయి' అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రధాని మోదీ వెల్లడించారు. పలు హామీలను ప్రకటించారు. కాగా జమ్మూకశ్మీర్ ఎన్నికలకు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉండగా.. వరుసగా ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. కిష్త్వాడ్, ఉధంపుర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. కాగా జమ్మూకశ్మీర్లో సెప్టెంబర్ 18 నుంచి అక్టోబర్ 1 వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగనుంది.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 14 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ గణేష్ నగర్ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్, కొండల్ రెడ్డి, నిర్వాహకులు వేముల సంతోష్ రెడ్డి,కొంద్రు హనుమంతు,సురవి సత్యపాల్ రెడ్డి, మురళి,ప్రేమ్ గౌడ్, చిందం గణేష్, ప్రణయ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, శేఖర్,కాలనీవాసులుతదితరులు పాల్గొన్నారు.

# నేడు పీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం.







**నాయకులు పెద్ద ఎత్తున తరలిరండి : కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పరమేశ్వర్‌రెడ్డి పిలుపు**

ఉప్పల్, సెప్టెంబర్ 14( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి పెద్ద సంఖ్యలో తరలిపోదామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ ఈనెల 15న పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్, నాచారం 5 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఉప్పల్ భగాయత్‌లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ మందుముల పరం-సేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి ప్రతి డివిజన్ నుంచి పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కొత్త అధ్యక్షుడి సలహాలు, సూచనలతో మనమంతా పార్టీ కోసం పని చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా మన మీదనే ఉంటుందన్నారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ ప్రధాన రహదారికి నిధులు కేటాయించండి: కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్





చిలుకానగర్, సెప్టెంబర్ 14( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ని శనివారం జిహెచ్ఎంసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా చిల్కానగర్ ప్రధాన రహదారి చిల్కానగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు రోడ్డు బాగా దెబ్బతిన్నదని, నూతన సిసి రోడ్డు వేయాలని,అదేవిధంగా వర్షపు నీరు సీవరేజ్ కొరకు 1200 (ఎంఎం డయా ) పెద్ద ట్రంక్ లైన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి వెంటనే వారి చీఫ్ ఇంజనీర్ ని పంపించి ఎస్టిమేట్స్ చేయించి వీలైనంత తొందరలో ట్రంక్ లైన్, సిసి రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 14 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వరూపునగర్ వెల్ఫేర్ అసోసియేషన్,హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓల్డ్ భారత్ నగర్ విజయపురి కాలనీ ఆవుల జంగ రెడ్డి అద్వర్యం లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో,సల్ల ప్రభాకర్ రెడ్డి ,హనుమంతు ,రాఘవేందర్ ,బాబీ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు





మల్లాపూర్, సెప్టెంబర్ 14( వాస్తవ తెలంగాణ ): మల్లాపూర్ లో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. మల్లాపూర్ సుభాష్ నగర్ మల్లికార్జున్ నగర్ ప్రాంతాల్లోని గణేష్ మండపాలను మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు కాలనీ వాసులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మల్లాపూర్ లో శాంతియు-ంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి గణేష్ మండప నిర్వాహకులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని వెల్లడించారు. గణేష్ మండపంలో నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్వయంగా వెళ్లి పరిష్కరిస్తున్నట్లు ఆంజనేయులు పేర్కొన్నారు. రవీంద్ర సాగర్, గంగాధర్ శ్రీకాంత్ సత్తి గౌడ్ దొడ్డి యాదగిరి, పవన్ సబిత గణేష్ వెంకటేష్ లతోపాటు భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటర్ డిస్టిక్ కోకో ఛాంపియన్షిప్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయి ఖో ఖో ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**-పాల్గొన్న ఖోఖో రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి**

కాప్రా, సెప్టెంబర్ 14( వాస్తవ తెలంగాణ న్యూస్ ): శ్రీ సాయి మోడల్ హై స్కూల్ ఆధ్వర్యంలో హెచ్ బీ కాలనీ డివిజన్ ఫేజ్-1 గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 34వ సబ్ జూనియర్ తెలంగాణ ఇంటర్ డిస్టిక్ కోకో ఛాంపియన్షిప్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయి ఖో ఖో ఆటల పోటీలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఖోఖో రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువులతో పాటు ఆటలు ఆడటం కూడా శారీరక ఎదుగుదల దృఢంగా, ఫిట్ గా ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆటలు ఆడటం వల్ల శా రీ ం ్ క ్ ం గా , మానసికముగా దృఢముగా ఉంటారన్నారు. ఇదే విధంగా పిల్లలు ఆటల పోటీల్లో రాణించాలని రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి మరియు దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆటల్లో ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి మోడల్ హై స్కూల్ కరెస్పాండెంట్ సందీప్, నాయకులు చారి, కిరణ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, వాసు, ఉస్మాన్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



హబ్సిగూడ, సెప్టెంబర్ 14 ( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్ లోని శ్రీనివాసపురం ,పిఎస్ కాలనీ, రవీంద్ర నగర్, ఎన్ఎస్ఎల్, స్నేహనగర్ కాలనీలలో ఏర్పాటు చేసినటువంటి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, ప్రధాన కార్యదర్శిలు చెల్లోజు ఎల్లాచారి,చింతకింది ప్రవీణ్,రంగరవి,బానోత్ రమేశ్ నాయక్, పుల్లూరి భాస్కర్,సాధినేని గీత, కోండేరు స్రవంతి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన సంగీత కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శన




ఉప్పల్, సెప్టెంబర్ 24( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ మినీ శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ సాయి నటరాజ్ కూచిపూడి అకాడమీ గురువు తులసి శిష్య బృందం చే సంగీత కచేరి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. రమేష్ తూర్పు సీఈఓ టి ఆర్ 9 టి వి , శంకర్ ప్రసాద్ తబలా విద్వాన్సులు, రమణ చారి ప్రముఖ వ్యాఖ్యాత ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు . మృణాళిని , లలిత, హార్దిక్, ఆనయ, సహస్ర, స్కంద, నాగ సాయి మొదలైన వారు సంగీత కచేరీలో మహా గణపతిమ్, వందనం జయ గణేశా, రామ రామ రామ , లింగాష్టకం, గరుడ గమన, రామ చంద్రాయ మొదలైన పాటలను ఆలపించారు. వినాయక కౌతం, మూషిక వాహన, రామదాసు కీర్తనలు, సరస్వతి, ఆదిలక్ష్మి, రామాయణ శబ్దం, దశావతారాలు మొదలైన అంశాలను నైనికా, సాన్విక, భరణి, జాహ్నవి, ఆషిత, శ్రీనిక మొదలైన వారు కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రదర్శించారు.




# నేడు జరిగే పీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తరలి రండి : కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి పిలుపు

ఉప్పల్, సెప్టెంబర్ 14( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి పెద్ద సంఖ్యలో తరలిపోదామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన





అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ ఈనెల 15న పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా ,ఏఎస్ రావు నగర్ ,చెర్లపల్లి ,హౌసింగ్ బోర్డు కాలనీ ,మల్లాపూర్ 5 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో



సమావేశం జరిగింది. చెర్లపల్లి శ్రీకృష్ణ కన్వెన్షన్ లో జరిగిన సమావేశానికి పార్టీ నియోజకవర్గం ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి ప్రతి డివిజన్ నుంచి పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కొత్త అధ్యక్షుడి సలహాలు, సూచనలతో మనమంతా పార్టీ కోసం పని చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా మన మీదనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పావని రెడ్డి ,ధనపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, సీతారాం రెడ్డి, గడ్డం యాదగిరి, డివిజన్ అధ్యక్షులు కే నాగ శేషు, కేశెట్టి ప్రసాద్, సింగిరెడ్డి వెంకటరెడ్డి, హెచ్ బి కాలనీ ,జనరల్ సెక్రెటరీ ఉదయ్ మల్లాపూర్, కే సాయి గౌడ్,,యూత్, ప్రశాంత్ గౌడ్, రవితేజ, రాజేష్ కాంగ్రెస్ నాయకులు, విఠల్ నాయక్, పూర్ణ యాదవ్, మల్లారెడ్డి, మురళి, జ్యోతి, ఎం శ్రీకాంత్, రాజు, భూపాల్ రెడ్డి, అజీజ్, బి నరసింహ, టి అనిల్ కుమార్, మేదరి రామలింగం, సింగం కిరణ్, కరీముల్లా, హీరలాల్, వంశీ, సర్ప రాజ్, జెమిని, జమీల బేగం, జానీ బాయ్, ఎస్వి కిట్టు, ఎం బాలరాజ్, కే బాలరాజ్,మనోహర్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం నేత పబ్బతి శేఖర్ రెడ్డి, నాయకులు





ఉప్పల్, సెప్టెంబర్ 14( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అసోసియేషన్ వారు నిర్వహించిన గణపతి మండపానికి అసోసియేషన్ సభ్యులు జాల శ్రీనివాస్ రావు, రమణ, వెంకట్ రెడ్డి, సంపత్, వినోద్ మరియు నర్సిరెడ్డి ల ఆహ్వానం మేరకు గణనాధుని దర్శించుకొని అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. చాకలి బస్తీ వివేకానంద యువజన సంఘం సభ్యులు సురేష్ నేత,సాయి గౌడ్,రాకేష్,రాజేష్,శ్రీనివాస్ గౌడ్ వారి ఆహ్వానం మేరకు గణనాధుని దర్శించుకొని వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, డాక్టర్ అశోక్, పసల ప్రసాద్, వెంకటేష్ బొల్ల, బజారు హేమంత్ గౌడ్, సాయి నాగార్జున, సురేష్ ముధిరాజ్, శివ కెపి, గవ్వల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బాధితులకు న్యాయం చేయండి



జేపీసీ సభ్యురాలు డీకే అరుణకు వినతిపత్రం అందజేసిన బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్

బోడుప్పల్ - వాస్తవ తెలంగాణ: బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో వక్ఫ్ బాధితుల సమస్యకు పరిష్కారం చూపేందుకు జేపీసీ తరుపున చొరవ తీసుకోవాలని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జేపీసీ సభ్యురాలు డీకే అరుణను కోరారు. శనివారం నాడు వక్ఫ్ బాధితుల సమస్యపై అద్యయనం చేసేందుకు గాను బోడుప్పల్ కార్పొరేషన్ అర్ఎన్ఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని వక్ఫ్ భూ సమస్యకు గల కారణాలతో కూడిన వినతిపత్రం అందించారు.గత పాలకులు చేసిన పాపాలే ఇప్పుడు పది వేల కుటుంబాలకు శాపంగా మారిందని తెలిపారు. వక్ఫ్ భూమి నుండి ఈ భూములను విముక్తి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు డీజే అనుమతులు లేవు

**ఉత్సవ కమిటీలు పోలీసు వారికి సహకరించాలి**
**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**
**రామన్నపేట ఎస్ ఐ పి మల్లయ్య**

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటయాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల సబ్ ఇన్స్పెక్టర్ పి మల్లయ్య మాట్లాడుతూ మండల ప్రజలు యువత గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎలాంటి డిజె సౌండ్ అనుమతులు లేవని ప్రార్థన మందిరాలు గాని దేవాలయాల గాని ప్రభుత్వ పాఠశాలల గానీ ప్రజలకి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాత్రి 10 గంటల వరకే తక్కువ శబ్దంలో కార్యక్రమంలో నిర్వహించుకోవాలని 10 తర్వాత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ,వినాయక శోభయాత్ర కార్యక్రమాలు, ఊరేగింపులు తక్కువ శబ్దంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని, పై నిబంధనలను ఉల్లంఘిస్తే నిర్వాహక కమిటీ వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని పై నిబంధనలు సుప్రీం కోర్ట్ఆదేశాల మేరకే నిర్ణయం తీసుకుంటున్నామని ఈ సందర్భంగా అన్నారు, ముఖ్య గమనిక: ప్రతి వినాయక మండపం వద్ద 24/7 ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా రాత్రి వేళలో కాపలా ఉండాలి. విగ్నేష్ నీ చేతిలో ఉన్నటువంటి లడ్డు కోతులు కానీ కుక్కలు గాని దొంగల బారిన పడే అవకాశం ఉన్నందున ఉత్సవ నిర్మాణ కమిటీ బాధ్యత తీసుకొని కాపాడుకొనవలెను. విగ్నేశుని దీపమును ఉత్సవ కమిటీ బా ధ్ య తా య ు ు త ం గా కాపాడుకొనవలెను ఇటుకలు గాని ఇనుప డబ్బాలు గాని ఏర్పాటు చేసుకొని దీపాన్ని కాపాడుకునే బాధ్యత నిర్వహణ కమిటీదే విగ్నేశ్వరుని విమర్జన సందర్భంగా స్థలాన్ని ఎంపిక చేసుకుని ఏ రోజున విమర్జన కార్యక్రమం నిర్వహిస్తారో పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి విగ్నేశ్వరుని మండపం వద్ద ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఇసుకను నీటిని ఏర్పాటు చేసుకునే బాధ్యత నిర్వాహన కమిటీదే పై జాగ్రత్తలు పాటిస్తూ శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలి, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో దైవ కార్యక్రమాన్ని జరుపుకొని పోలీస్ వారికి సహకరించాలని ఈ సందర్భంగా అన్నారు




# మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం

**కూనూరు సాయికుమార్ గౌడ్**

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు జేల్లా ప్రకాష్ అనారోగ్య కారణాలతో మృతిచెందగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్, సహృదయంతో స్పందిస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకి అందజేసి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి దహనకార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి వెంట పాల్గొన్నవారు రాపోలు బలరాం ,రాపోలు గణేష్, రాపోలు అంబరుషి ,వనం సిద్దేశ్వర్ ,రాపోలు శ్రీకాంత్, రాపోలు భవన ఋషి, రాపోలు పాండు, బడుగు అమర్నాథ్ ,రాపోలు రాజు, జేల్లా గోపాల్, జేల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ దాసును కలిసిన రామన్నపేట మీడియా మిత్రులు



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ దాసును శనివారం రామన్నపేట జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కొండ మల్లేశం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారిని కోరారు. వారి వెంట రామన్నపేట జర్నలిస్టులు రుద్రాల శ్రీరాములు, లవణం ఉపేందర్, నడిగోటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానానికి దాతల సహకారం అభినందనీయం

**- కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి**

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలి అన్నదానానికి దాతలు సహకారం అందించడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో నీర్నెముల లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని దానాలలో అన్న దానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదే విధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీ తంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి సవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దాతలు ముత్యాల పెద్ద సాయిలు రాములమ్మ, ఆవుల సత్యనారాయణ మంగమ్మ, చిప్పలపల్లి కిష్టయ్య కాంతమ్మ, చిప్పలపల్లి



సత్తయ్య పద్మ, నోముల స్వామి రక్షిత హర్షిత,నోముల కళ్యాణ్, నోముల సాయితేజ నిఖిల్ తేజ,ఆవుల ఆదిత్య యాదవ్,ఆవుల రవీందర్ సుష్మ,నోముల యాదగిరి ధనమ్మ, నోముల విష్ణు, నోముల నరేష్, నోముల శివ అశ్విని, నోముల మల్లేష్ వసంత, నోముల కృష్ణ కీర్తి,చిప్పలపల్లి స్వామి లాస్య,చిప్పలపల్లి అక్షయ హర్షిని సాయి విగ్నేష్,అలకుంట్ల మధు శ్రీ వరుణ్ సాయి యశ్వంత్,ముత్యాల రాకేష్, నోముల తరుణ్, చిప్పలపల్లి ఉపేందర్, నోముల మల్లికార్జున్,నోముల భాను తేజ్, నోములు అభిరామ్ లకు ప్రత్యేక ధన్యవాదములు యూత్ సభ్యులు తెలిపారు.

# ఘనంగా గంగమ్మ ఒడిలోకి గణనాథులు

**1వ వార్డు ఔరంగాబాద్ లో 13 గణనాథులు నిమజ్జనం**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు

మెదక్ పట్టణంలోని 1వ వార్డు ఔరంగాబాద్ లో ఏడు రోజులు వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి భారీ ఊరేగింపు తో వార్డు పురవీధుల గుండా వినాయకుల శోభాయాత్ర అట్టహాసంగా ఊరేగింపు కొనసాగింది. వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేశుని కి గణేష్ మండలి సభ్యులు వీడుకోలు పలికారు. వెళ్లిరా గణపయ్య అంటూ చిన్న పెద్ద తేడా లేకుండా కేరింతల కొడుతూ డిజె, డప్పు చప్పుడుల మధ్య బ్యాండ్ బాజా లతో కేరింతలు కొడుతూ చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేశారు. బాణాసంచా కాలుస్తూ పుర వీధుల్లో ట్రాక్టర్ల పైన ఒకేసారి 13 వినాయకులను ఊరేగించారు. అనంతరం గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు,



పెద్దలు పాల్గొన్నారు.

# ఇసుక ఫిల్టర్లను కూల్చివేసిన అధికారులు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా కంది మండలం పరిధిలోని పెద్దనూరు బాతువులు, బేగంపేట, చిదురుప్ప గ్రామాల శివారులలోని నక్క వాగు పరివాహక ప్రాంతంలో రెవెన్యూ పోలీస్ అధికారులు ఇసుక ఫిల్టర్లను కూల్చివేశారు. వాల్టా చట్టానికి విరుద్ధంగా కృత్రిమ ఇసుక తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ విజయలక్ష్మి హెచ్చరించారు. ఇసుక ఫిల్టర్లు వేయరాదని ఎన్నిసార్లు హెచ్చరించి చెప్పినా ఎన్నిసార్లు కూల్చివేసిన మరి మరి ఉష్కి పిలిచారని ఏర్పాటు చేసుకొని కృత్యం సంగారెడ్డి ప్రాంతంలో అమ్మడం వల్ల కట్టుకునే వారికి పేదలకు నష్టం వాటిల్లుతుందని వారు తెలిపారు. ఇకనుంచి వాల్టా చట్టానికి విరుద్ధంగా కృత్రిమ ఇసుక తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ విజయలక్ష్మి హెచ్చరించారు సంగారెడ్డి రూరల్ ఎస్సై వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శివాజీ నగర్ లోని శ్రీ సాయిబాబా దేవాలయంలోని వినాయక మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు చైర్పర్సన్ దంపతులు గణపతి హెూమం కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొంగుల రవి, శివశంకర్ ముదిరాజ్, సంగం పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, నాయకులు పాల్గొన్నారు గణేష్ మండపం వద్ద ప్రజలకు అన్నదానం చేయడం మంచి అతిశక్తి అని వారు తెలిపారు. అన్నదానం చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని వారు తెలిపారు.



# బీజేపీ పార్టీ లా చేరినా నాగారం బజ రంగ్ యూత్ సభ్యులు



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలోని ఈస్ట్ గాంధీ నగర్ కు సంబంధించినా బజరంగ్ యూత్ అసోసియేషన్ నుండి 20 మంది యువకులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి గారు నాగారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మామిడి జంగారెడ్డి పాల్గొనడం జరిగింది. జైశ్రీరామ్

# జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురుపూజోత్సవ వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్**




పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన పటాన్చెరు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పా-ఠశాలల గురుపూజోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 3000 మంది ఉపాధ్యాయులకు 5 లక్షల రూ-పాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని సొంత నిధులతో అందజేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నవ సమాజ మార్గ నిర్దేశకులైన ఉపాధ్యాయులు.. విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. హాజరైన ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు.

# ముసిరి మిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ భాష దినోత్సవ వేడుకలు

ముసిరిమిల్లి వాస్తవ తెలంగాణ :ఆశ్రమ ఉన్నత పాఠశాల ముసిరిమిల్లిలో ఘనంగా జరిగిన హిందీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే హిందీ అక్షరాలతో కూర్చున్న బెట్టి హిందీ భాష దినోత్సవ ఔన్నత్యాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జి హెచ్ఎం బాపన్న దొర ఈ కార్యక్రమ నిర్వాహకులు హిందీ ఉపాధ్యాయులు గ్రేడ్ వన్ సోదే ఆదివిష్ణు దొర మాట్లాడుతూ భారతదేశం, ప్రపంచ దేశాల్లో హిందీ భాష యొక్క గొప్పతనాన్ని దాని యొక్క ఔన్నత్యాన్ని





కొనియాడారు..కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీ రాజారావు, గణిత శాస్త్ర అధ్యాపకులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల ఏ పి ఆర్ స్కూల్స్ పూర్వవిద్యార్థుల సంఘం సెక్రటరీ శ్రీ ఎన్విప



సత్యనారాయణ (సత్తి పండు), బోండ్ల ప్రసాద్, లెక్కల ఉపాధ్యాయులు మిర్తివాడ సంజీవరెడ్డి ఉపాధ్యాయులు , సోషల్ టీచర్ మంగిరెడ్డి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి భీమాణిక్యం: సంగారెడ్డి జిల్లా కంది మండలం బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రధాని మోదీ చిత్రపటానికి శనివారం పాలభిషేకం జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ, 70 సంవత్సరాలు పైబడిన అందరికీ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు బిజెపి జిల్లా కార్యాలయంలో పాలాభిషేకం జరిపించారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల వృద్ధులకు ఆరోగ్యపరంగా ఇలాంటి సమస్యలు ఉన్న సిబ్బంది ఉ ఒడకూడదని తెలిపారు. 70 సంవత్సరాలు దాటినా వృద్ధులకు ఉ చిత వైద్యం ఉచిత శిక్ష అందించడంలో బిజెపి ప్రభుత్వం ముందడుగు వేసిందని ఆమె తెలిపారు వైకుంతపురం ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# 16న ప్రజావాణి కార్యక్రమం రద్దు కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ఈనెల 16వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీన మీలా ఉన్నవి పండుగ రోజు సెలవు కావడంతో ముస్లిం సోదరులు పండగ జరుపుకుంటారని కాబట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు కూడా కలెక్టర్ కార్యాలయం కు రావద్దని ఆమె సూచించారు.



# శివాజీ యూత్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్పల్లి మున్సిపల్ పరిధి క్రిస్టల్ వెంచర్ కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుని కి చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివాజీ యూత్ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, నసిరుద్దీన్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, బిజెపి యూత్ లీడర్స్ సాయి కిరణ్



రెడ్డి, కార్తీక్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, సాయి తిలక్, సాయి రెడ్డి, చందు, ముఖేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని

**దేవరకొండ శ్రీనివాస్, భాస్కర్ గౌడ్**

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్ 2 లో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కాలనీ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్, భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో పద్మనగర్ ఫేస్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. మహిళలు కోలాటాలతో అలరించారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా ఇక్కడికి వచ్చిన భక్తులందరికీ ఆ దేవుని యొక్క కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ నగర్ ఫేస్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఏచూరి మరణంతో సంతాప సూచికంగా సిపిఎం ఆధ్వర్యంలో కేవలం భవన్ నుండి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు అరుణాపతాక ర్యాలీ భారీగా శనివారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమకానికి తీరని లోటని తెలిపారు. సీతారాం ఏచూరి వంటి మహానీయుడు ఇక మరి సాటి ఎవరు రారని ఆయన తెలిపారు ఉద్యమాల అధినేతగా పేరుందినటువంటి సీతారాం ఏచూరి కి హర్ష-త్రేఖాలు సంగారెడ్డి పట్టణ ప్రజలు అందరూ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగులు మల్లేశం నాయకులు పాల్గొన్నారు.

# వినాయకుడికి విద్యానగర్ కాలనీవాసులు ప్రత్యేక పూజలు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణ కేంద్రంలోని ఐదవ వార్డు విద్యానగర్ కాలనీ లో బజరంగ్ దళ్ యువసేన యూత్ వినాయక నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బజరంగ్ దళ్ య-ూత్ ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద కుంకుమ అర్చన పసుపు బొట్టు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా ఐదవ వార్డు కాలనీ మహిళలు పెద్ద ఎత్తున వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా పూజారి వేణు పంతులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తూప్రాన్ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతోని చల్లగా ఉండాలని పూజలు నిర్వహించినట్టు తెలిపారు , ఈ కార్యక్రమంలో



బజరంగ్ దళ్ యూత్ సభ్యులు , కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధికి వరద బాధితుల కొరకు విరాళం అందజేసిన రిటైర్డ్ ఉద్యోగి



గూడూరు, వాస్తవ తెలంగాణ: విజయవాడ వరద బాధితుల సహా-యార్థం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి తోడుగా. గూడూరు శాసన సభ్యుడు డా!! పాశిం సునీల్ కుమార్ స్ఫూర్తితో. గూడూరు పట్టణం, మాళవ్య నగర్ వాస్తవ్యులు, రిటైర్డ్ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ మద్దూరు రామ్ ప్రసాద్ 25000/- వేల రూపాయులు చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి శాసన సభ్యుడు డా!! పాశిం సునీల్ కుమార్కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ , తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మాజీ కౌన్సిలర్ తిరుపతి పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు, ఎం.డి. అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794